AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in










నగరంలో శుక్రవారం సాయంత్రం వాన దంచికొట్టింది. భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. - అక్షరటుడే, ఇందూరు





## పొరపాట్లు జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవు

**అక్షరటుడే, కామారెడ్డి:** ఎన్నికల ప్రక్రియలో పూర్తి బాధ్యతాయుతంగా ఉండాలని, పొరపాట్లు చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగాలంటే పూర్తి అవగాహన ఉండాలని, శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకొని సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, జిల్లా పరిషత్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో సంతోష్ కుమార్, తహశీల్దార్ సత్యనారాయణ, మండల విద్యాధికారి యోసఫ్, మండల పంచాయతీ అధికారి సురేందర్ పాల్గొన్నారు.




## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**అక్షరటుడే, బోధన్:** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సాయిచైతన్య సూచించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి వంతెనను శుక్రవారం ఆయన పరిశీలించారు. రానున్న రెండుమూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోలెవెల్ వంతెనలు, వాగులను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఎగువ ఉన్న మహారాష్ట్ర నుంచి భారీగా వరద వస్తున్నందున కందకుర్తి వంతెనను ఆనుకుని వరద ప్రవహిస్తోందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి, విష్ణుపురి నుంచి సైతం భారీగా వరద వస్తున్నందున స్థానిక ప్రజలు అలర్ట్‌గా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సంబంధిత రెంజల్ పోలీస్ స్టేషన్‌ను గాని.. డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. పోలీస్ కంట్రోల్ రూం 8712659700 సంప్రదించాలని తెలియజేశారు. సీపీతో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ సంతోష్ రెడ్డి, రెంజల్ ఎస్సై చంద్ర మోహన్, రెంజల్ తహశీల్దార్ శ్రవణ్ కుమార్ తదితరులు పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**అక్షరటుడే, బాన్సువాడ:** నస్రుల్లాబాద్ మండల పరిధిలో శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. అంకోల్, కామశెట్టిపల్లి, నస్రుల్లాబాద్ గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. కేటాయించిన లబ్ధిదారులు తక్షణమే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## వేల్పూర్‌లో ఇండోర్ స్టేడియం ప్రారంభం

**అక్షరటుడే, ఆర్మూర్ :** వేల్పూర్ మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంను ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ఇండోర్ స్టేడియం మరమ్మతులకు రూ.35 లక్షల నిధులు మంజూరు చేశారు. వీటితో షటిల్, కబడ్డీ కోర్టులను బాగు చేయించారు. కాగా.. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి శుక్రవారం స్టేడియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు స్టేడియంను వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో వేల్పూర్‌నకు గుర్తింపు తేవాలన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 424 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

కొత్త మద్యం దుకాణాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వం ఈ సారి గౌడ్‌లతో పాటు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఖరారు చేసింది. ఈ మేరకు కలెక్టర్లు రిజర్వ్‌డ్ దుకాణాల కోసం డ్రా తీశారు. అయితే విక్రయాలు ఎక్కువగా సాగే పలు దుకాణాలు రిజర్వ్ అయ్యాయి. దీంతో వాటిని దక్కించుకోడానికి బడాబాబులు, రాజకీయ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఆ కులంలో తమకు నమ్మిన బంట్లను ఎంచుకొని వారి పేరిట టెండర్ కోసం దరఖాస్తు వేయించాలని చూస్తున్నారు. ఈ మేరకు బినామీల కోసం అన్వేషణ ప్రారంభించారు. – అక్షరటుడే, కామారెడ్డి



# బినామీల కోసం వేట!

- మద్యం దుకాణాలకు ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ
- రిజర్వ్‌డ్ షాపులను దక్కించుకోవడానికి బడాబాబుల యత్నం
- నమ్మకంగా ఉండే వారికోసం అన్వేషణ

కామారెడ్డి జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఇందులో ఏడు గౌడ్‌లకు, ఐదు ఎస్సీలకు, రెండు ఎస్టీలకు కేటాయించారు. నిజామాబాద్ జిల్లాలో 102 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఇందులో గౌడ్‌లకు 11, ఎస్సీలకు 11, ఎస్టీలకు రెండు దుకాణాలు కేటాయించారు. అయితే రిజర్వేషన్ కేటాయించబడిన దుకాణాలు అత్యధికంగా మద్యం విక్రయాలు సాగేవి కావడం గమనార్హం. దీంతో వాటిని దక్కించుకోవడానికి తీవ్ర పోటీ ఉంది. దీంతో కొందరు బడాబాబులు, రాజకీయ నేతలు, ఇప్పటికే మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు వాటిని ఎలాగైనా దక్కించుకోవాలని చూస్తున్నారు. బినామీల ద్వారా టెండర్లు వేయించాలని ప్లాన్ చేస్తున్నారు.

### ముందుగానే అగ్రిమెంట్

ఎవరి పేరున పడితే వారి పేరు మీద దుకాణాల కోసం దరఖాస్తు చేయడానికి టెండర్ వేయాలనుకునే వ్యక్తులు సాహసించడం లేదు. నమ్మకమైన వ్యక్తులు దొరికితేనే అడుగు ముందుకు వేస్తున్నారు. పోయిన సారి కూడా కూడా ఇలాగే టెండర్లు వేయించారు. తీరా టెండర్ దక్కాక కొంతమంది బినామీలు ఝులక్ ఇచ్చారు.



టెండర్ తామే తీసుకుంటామని, అవసరమైతే గుడ్ విల్ ఇస్తామని చెప్పడంతో అనేక చోట్ల గొడవలు జరిగాయి. దాంతో ఈసారి అలా జరగకుండా పకడ్బందీగా ముందుకు వెళ్తున్నారు. నమ్మకమైన వ్యక్తి దొరికినా అతని దగ్గర దుకాణం తమకే ఇస్తానని ముందుగానే అగ్రిమెంట్ రాసుకునే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. టెండర్ దక్కితే దరఖాస్తు చేసిన వ్యక్తి మాట మార్చకుండా ఈ విధానానికి శ్రీకారం చుడుతున్నట్లుగా సమాచారం.

### భారీగా బెల్టు షాపులు

ఉమ్మడి జిల్లాలో భారీగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. వీటిలో చాలా వరకు మద్యం దుకాణాల నిర్వాహకులకు సంబంధించినవే ఉన్నట్లు సమాచారం. గతేడాది టెండర్ దక్కించుకున్న వాళ్లు ఈసారి కూడా దుకాణాలు దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కాగా.. ఉమ్మడి జిల్లాలో మద్యం దుకాణాలకు టెండర్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇందుకోసం ఎక్సైజ్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులు వచ్చేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతంలో దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలు ఉండగా ఈసారి రూ. 3 లక్షలకు పెరిగింది. దీంతో దరఖాస్తులు తక్కువగా వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయినట్టుగా తెలుస్తోంది. దరఖాస్తులు ఎక్కువగా వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం.

## చండీ హోమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే




**అక్షరటుడే, వర్ని :** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మోస్రా, చింతకుంట, తిమ్మాపూర్ గ్రామాల్లో దుర్గా మండపాలను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ మేరకు మండపాల్లో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామస్థులకు దేవుని రథం కోసం రూ. 50 వేలు, మోస్రా దుర్గా భవానికి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, రవి కోర్వ, శ్రీహరీ గౌడ్, నాగిరెడ్డి, శ్రీనివాస్, హన్మండ్లు, అభిలాష్ గౌడ్, గణేష్, సంపత్, నరేశ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఆర్టీసీలో గిఫ్ట్ స్కీమ్

**అక్షరటుడే, ఆర్మూర్:** ఆర్మూర్ ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికులకు గిఫ్ట్ స్కీంను ఏర్పాటు చేసినట్లు డీఎం రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27 నుండి అక్టోబర్ 6 వరకు సెమి డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి, రాజధాని బస్సులో ప్రయాణికులు ప్రయాణం ముగిసిన తర్వాత టికెట్ వెనకాల పేరు, అడ్రస్, ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన లక్కీడ్రా బాక్స్‌లో వేయాలని ఆయన తెలిపారు. అక్టోబర్ 8న లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తామన్నారు. మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండో బహుమతిగా రూ.15వేలు, మూడో బహుమతి గా రూ.10వేల నగదును చెక్కు రూపంలో అందించడం జరుగుతుందన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్‌స్టేషన్ల నిర్మాణం

**అక్షరటుడే, బోధన్:** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టేందుకు సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు నవీపేట్ మండలం హనుమాన్ ఫారం, సాలూర మండలం జాడి జమాల్‌పూర్ గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో బోధన్ నియోజకవర్గంలో ఒక్క సబ్‌స్టేషన్ కూడా మంజూరు చేయలేదన్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు విద్యుత్ అంతరాయంతో అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కొత్తగా నిర్మించబోయే సబ్‌స్టేషన్లను మూడు నెలల్లోగా పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. ఒక్కో సబ్‌స్టేషన్‌ను రూ. 2.23కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, బోధన్ డీఈ ముక్తార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ రాంచందర్, ఎస్ఈ రాపల్లి రవీందర్, డీఈ నిజామాబాద్ ఎం.శ్రీనివాస్, ఏడీఈ కన్‌స్ట్రక్షన్స్ తోట రాజశేఖర్, ప్రశాంత్‌రెడ్డి, నగేష్‌కుమార్, నవీపేట్ ఏఈ ఆనంద్, శ్రీనివాస్, కన్‌స్ట్రక్షన్స్ వినోద్, ఏఈ సుమిత, కళ్యాణ్, మాజీ జెడ్పీటీసీలు శ్రీనివాస్ గౌడ్, సాయిరెడ్డి తదితరులున్నారు.



## రూ.100 కోట్ల విపత్తు సహాయ నిధికి ఎమ్మెల్యే విజ్ఞప్తి

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తీవ్ర నష్టం జరిగింది. అనేక గ్రామాలు ముంపునకు గురవడంతో పాటు వం దలాది ఇళ్లు కూలిపోయాయి. రహదారులు ధ్వం సమై గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ వరల్డ్ బ్యాంక్ గ్లోబల్ ఫెసిలిటీ ఫర్ డిజాస్టర్ రిడక్షన్ అండ్ రికవరీకి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పునరావాసం, పునర్నిర్మాణం, భవిష్యత్ విపత్తులకు సన్నద్ధత కోసం కనీసం రూ.100 కోట్ల విపత్తు సహాయ నిధులు మంజూరు చేయాలని కోరారు.




## వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ వ్యాయామశాల ప్రారంభం

**అక్షరటుడే, ఇందూరు:** మనిషి శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సహకార దర్శి వెంకన్న, బజరంగ్ దళ్ రాష్ట్ర సంయోజకుడు శివరాములు అన్నారు. వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆదర్శనగర్‌లో గల విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వ్యాయామశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, విభాగ్ కార్యదర్శి కృష్ణ, జిల్లా కార్యదర్శి దయానంద్, ఆనంద్, ధాత్రిక రమేశ్, నాంపల్లి శేఖర్, రాంప్రసాద్ చటర్జీ, నికేష్, అఖిల్ పాల్గొన్నారు.



## ఫెయిల్యూర్ సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు

**అక్షరటుడే, కామారెడ్డి:** రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్యూర్ సీఎంగా చరిత్రలో నిలిచిపోతారని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. పాల్వంచ మండలంలో శుక్రవారం సాయంత్రం బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి మోసం చేసిన చరిత్ర సీఎంగా రేవంత్ రెడ్డికి దక్కిందని విమర్శించారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబోద్దీన్, నాయకులు రాంరెడ్డి, బాలచంద్రం, రాజా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

**అక్షరటుడే, ఆర్మూర్:** ప్రతి పేద కుటుంబం సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. 92 మంది అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆదర్శ గ్రామం అంకాపూర్ నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆధునిక వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న అంకాపూర్ గ్రామ రైతులు, మరింత ప్రగతి సాధించేలా చొరవ చూపాలన్నారు. అధిక దిగుబడి, నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించేలా ఈ ప్రాంత రైతాంగానికి ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ రమేశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, హౌసింగ్ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్, డీఈ నివర్తి, ఆర్మూర్ ఎంపీడీవో శివాజీ పాల్గొన్నారు.

అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND

2

నిజామాబాద్/కామారెడ్డి
శుక్రవారం
26.9.2025

www.aksharatoday.in

AKSHARA TODAY



## ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలు

**అక్షరటుడే, భీమ్‌గల్:** టీజీఎండీసీ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి జన్మదిన వేడుకలను భీమ్‌గల్‌లో శుక్రవారం నిర్వహించారు. భీమ్‌గల్ పట్టణంతో పాటు.. బడా భీమ్‌గల్ ముచ్కూరు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, యువజన విభాగం ఉపాధ్యక్షుడు ఆరేపల్లి నాగేంద్ర, మండల నాయకులు గట్టు సతీశ్, రాగుల మోహన్, పిట్ల శ్రీనివాస్, కుమ్మరి శంకర్, సురేష్ పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లిలో..**



**అక్షరటుడే, కమ్మర్‌పల్లి:** మండల కేంద్రంలో టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గణేష్, బుచ్చన్న, శ్రీనివాస్,రాజేష్, రాకేష్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్, నరేష్, రాజేశ్వర్, జగదీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**అక్షరటుడే, ఇందూరు :** విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నిజామాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ ఖలీంసాబ్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో శుక్రవారం పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రణాళిక, విద్యార్థుల క్రమశిక్షణ, భవిష్యత్తు లక్ష్యాలను చర్చించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**గాంధారి కళాశాలలో..**



**అక్షరటుడే, గాంధారి :** గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గడ్డం గంగారం మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర తప్పనిసరిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో లెక్చలర్లు రాజగోపాల్, లక్ష్మణ్, విజయ్ కుమార్, శ్రీధర్, రమేష్, వెంకటస్వామి, సరిత సుజాత స్వప్న సాంబాజి మమత తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



నగరంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని బంగారు ఆభరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో కుంకుమార్చనలు నిర్వహించారు.
– అక్షరటుడే, స్టాఫ్ ఫొటోగ్రాఫర్

## డ్రంకన్ డ్రైవ్‌లో పలువురికి జైలుశిక్ష

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** డ్రంకన్‌డ్రైవ్‌లో పలువురికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ ఆదేశానుసారం నగరంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లుగా గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ముగ్గురికి రెండురోజులు జైలు శిక్ష విధిస్తూ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ తీర్పునిచ్చారు. అలాగే మరో ఐదుగురికి రూ.8,500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## 157 ఫోన్లను రికవరీ చేశాం: ఎస్పీ

**అక్షరటుడే, కామారెడ్డి:** జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న మొబైల్స్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. తాజాగా.. ఈ టీం సభ్యులు రూ.25 లక్షల విలువ చేసే 157 మొబైల్స్ రికవరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఈ వారంలో 968 ఫోన్లు, పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 3,862 ఫోన్లు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిమ్ బ్లాక్ చేసి కొత్త సిమ్ తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత డేటా పోయే ప్రమాదం ఉందన్నారు. రికవరీ చేసిన ఫోన్ల కోసం జిల్లా కార్యాలయానికి వచ్చి పొందాలని ఎస్పీ సూచించారు.



నగరంలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే





నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో..



కామారెడ్డిలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంగ్వాన్



నగరంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర

# వీరనారి చాకలి ఐలమ్మ

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని పలువురు వక్తలు కొనియాడారు. ఉమ్మడి జిల్లాలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయిధపోరాటంలో ఆమె చూపిన తెగువ ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

– అక్షరటుడే, నెట్‌వర్క్



వేల్పూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



బాన్సువాడలోని పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో..



బాల్కొండ మండల కేంద్రంలో..



కామారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



వేల్పూర్ మండల కేంద్రంలో..



చంద్రాయన్‌పల్లిలో..



ఆర్మూర్‌లోని వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో..



కోటగిరిలో..



లింగంపేట మండల కేంద్రంలో..



ముప్కాల్‌లో..

## ఉషోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**అక్షరటుడే, బోధన్:** పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ సైతం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కృషి పట్టుదలతో చదువుకోవాలని.. తద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉద్బోధించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. కళాశాల ప్రతినిధులు రమణి సునీత దుష్యంత్, వెంకట రమణి మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతిని సాంప్రదాయాన్ని మర్చిపోవద్దన్నారు. బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇళ్లు, ఆలయాలను దోచుకున్న అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

**అక్షరటుడే, కామారెడ్డి:** హైవే పక్కన ఉన్న ఇళ్లు, ఆలయాలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులలో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఎస్పీ రాజేష్ చంద్ర మీడియాకు వెల్లడించారు. భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ఈనెల 10న పెద్దమ్మ గుడి హుండీలో నుంచి రూ.5 వేలు గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. అలాగే ఎల్లమ్మ గుడి, ముత్యాలమ్మ ఆలయాల తాళాలు పగులగొట్టి హుండీలలో డబ్బులను చోరీ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించారు. పోలీసుల విచారణలో ఆలయాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాల ద్వారా ఆటోలో వచ్చిన ముగ్గురు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. వారిని పట్టుకుని విచారించగా పలు చోరీల వివరాలు బయటకు వచ్చాయి. హైవేపై ఉన్న ఇళ్లు, ఆలయాలను టార్గెట్ చేసుకుని తాళాలు పగులగొట్టి విలువైన వస్తువులు చోరీలకు పాల్పడుతున్నటు గుర్తించారు. గతనెల 19న రామాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లన్న గుడి, సదాశివనగర్ మండలంలో ఎల్లమ్మ గుడిలో, ఈ నెల 9న రామాయంపేట పరిధిలోని అయ్యప్ప ఆలయంలో హుండీలోని నగదు, వెండి పూజా సామాగ్రి దొంగిలించారు. అదేరోజు భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో ఎల్లమ్మ, పెద్దమ్మ, ముత్యాలమ్మ ఆలయాల్లో హుండీలో నగదు, అమ్మవారి వెండి కళ్లు చోరీ చేశారు. పక్కనే ఉన్న ఇంటిలో బంగారు ఆభరణాలు, నగదు దొంగిలించారు. బస్వాపూర్ గ్రామంలోని ఆలయాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన గాంధారి సత్యం, మహారాష్ట్ర లాతూర్ జిల్లా అహ్మద్ నగర్‌కు చెందిన సయ్యద్ సమీర్, మహారాష్ట్ర లాతూర్‌కు చెందిన అహ్మద్ పఠాన్‌లు చోరీలకు పాల్పడినట్టుగా పోలీసులు గుర్తించి ఇద్దరిని శుక్రవారం అరెస్ట్ చేశారు. అహ్మద్ పఠాన్ పరారీలో ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి రెండు మొబైల్స్, ఒక ఆటో, మూడు జతల అమ్మవారి వెండి కళ్లు, తీర్థం చెంచా, ప్లేటు, వెండి దీపాలు, ఆటో కొనుగోలు చేసిన కాగితం, రూ.5వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, పరారీలో ఉన్న వ్యక్తిని పట్టుకోవడం కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఎస్పీ వెల్లడించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ రాజేష్ చంద్ర



## కల్లడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అక్షరటుడే, ఆర్మూర్:** ఆలూర్ మండలం కల్లడి గ్రామస్థులు ఇద్దరు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు.. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినయ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. కొంద్ర గంగారాంకు రూ.60వేలు, చొన్న బొర్రన్నకు రూ. 20వేల ఫండ్‌ను మంజూరు చేయించారు. ఆ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేగ పోశెట్టి, నీలగిరి శ్రీనివాస్, ఆలూరు మండల యూత్ ప్రెసిడెంట్ సిరికొండ మహేష్,జనరల్ సెక్రెటరీ కొంద్రా శివ కృష్ణ, యోహాన్, హబీబ్, గంగారం పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే రెమ్యూనరేషన్ అందజేయాలి

**అక్షరటుడే, ఇందూరు:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎస్టీజీ హెచ్ఎం నాన్ టీచింగ్ స్టాఫ్‌కు రెమ్యూనరేషన్ అందజేయాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షుడు కృపాల్‌సింగ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే చేపట్టి సుమారు 11 నెలలు పూర్తయిన ఇంతవరకు రెమ్యూనరేషన్ అందజేయలేదన్నారు. ఎన్యుమరేటర్లకు బ్లాక్ ప్రకారం ఒక్క కుటుంబ వివరాలు నమోదు చేస్తే రూ.15 నుంచి రూ.30 చొప్పున చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా రెమ్యూనరేషన్ అందజేయాలని కోరారు.



## ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**అక్షరటుడే, భీమ్‌గల్:** మండలంలోని మెండోరా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. డీసీసీ కార్యదర్శి కుంట రమేష్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, సత్యనారాయణ, సత్యం, శేరి లింబన్న, భూమన్న, వడ్డే భూమేష్, బాజిరెడ్డి గంగాధర్, పుప్పాల సాయన్న, బద్దుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





## మహాజన సభలో పలు తీర్మానాలు

**అక్షరటుడే, బాన్సువాడ:** బుడిమి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తాడ్కోల్ గ్రామ రైతు వేదికలో మహాజన సభ నిర్వహించారు. సమావేశానికి పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ మధుసూదన్ అధ్యక్షత వహించారు. యాసంగి సీజన్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ మంజూరు చేయాలని, పంట బీమా ద్వారా రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని సభ్యులు కోరారు. వరిధాన్యం డ్రైయర్ మిషన్ల కొనుగోలు చేయాలని తీర్మానించారు. పాలకవర్గ కార్యక్రమంలో సభ్యులు రాంరెడ్డి, బాలరాజు, గంగారాం, శంకర్, నాయకులు పాల్గొన్నారు.